క్లుప్తంగా

డ్రగ్ ఫ్రీ ఇండియాపై అవగాహన ర్యాలీ



సత్తెనపల్లి: పట్టణంలో డ్రగ్ ఫ్రీ ఇండియా పై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ సీఐ యు.శోభన్‌బాబు నేతృత్వంలో వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు కలిసి పట్టణ ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించి ప్ల కార్డులతో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ యు.శోభన్‌బాబు, తహసీల్దార్ ఎస్.సురేష్, ఎంపీడీఓ జీవీ సత్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, ఎస్ఐలు రఘుపతి, ఆవుల బాలకృష్ణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై..



అమరావతి: మత్తు పదార్థాలపై అవగాహన అవసరమని సీఐ ఎ.వి.బ్రహ్మం అన్నారు. సోమవారం మండల పరిధిలోని అమరావతి, ధరణికోట గ్రామాలలో మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత ర్యాలీ రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుడు కళాశాల నుంచి ధరణికోట మెయిన్ రోడ్డు గుండా క్రోసూరు రోడ్డు అమరావతి గాంధీబొమ్మ సెంటర్, దుర్గావిలాస్ సెంటర్, మీదుగా మద్దూరు డౌన్ సెంటర్ వరకు సాగింది ఈర్యాలీలో ఎస్ఐ నాగేంద్ర, పల్లోటి జూనియర్ కాలేజీ, ధాన్యకటక ఎడ్యుకేషనల్ అకాడమీల విద్యార్థులు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

పెదకూరపాడు: డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ వెంకట్రావు కోరారు. అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. ర్యాలీలో కాకతీయ విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

నేడే జగనన్న ఆణిముత్యాలుకు సత్కారం

అమరావతి: పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలలో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం సన్మానిస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొంటారని చెప్పారు.

నేడు కర్లపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం

మండలంలోని కర్లపూడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మాధురి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొంటారని చెప్పారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశాల జాబితా విడుదల

నకరికల్లు: మండలంలోని దేవరంలోని ఆదర్శ పాఠశాలలో ఈనెల 11వ తేదీన నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థుల జాబితాను పాఠశాలలో ప్రచురించినట్లు ప్రిన్సిపాల్ వేళాంగిణి మేరీ సోమవారం తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశానికి అర్హత పొందిన విద్యార్థులు ఆధార్‌కార్డు, 5వ తరగతి స్టడీ సర్టిఫికెట్, మార్కులిస్టులతో వెంటనే పాఠశాలలో సంప్రదించి ప్రవేశం పొందవచ్చన్నారు. తరగతులు ప్రారంభం కానున్నందున నిర్ణీత సమయంలోగా పాఠశాలలో చేరాలని సూచించారు.

23 నుంచి దేవాలయ భూములకు వేలం

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పలు దేవాలయాలకు సంబంధించిన భూములకు ఈ నెల 23 నుంచి బహిరంగ వేలం పాటలను సత్తెనపల్లి ఇన్‌స్పెక్టర్ వి.లీలావతి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్ ఈఓ గాదె రామిరెడ్డి సోమవారం తెలిపారు. ఆశక్తి గల వారు ఈ వేలం పాటలో రూ.2 వేలు చెల్లించి పాల్గొనాలని కోరారు. పాట పాడినవారికి వెంటనే కౌలు పూర్తిగా చెల్లించి రసీదు పొందవలసి ఉంటుందన్నారు. ఈ నెల 23న రెంటాల గ్రామంలో గం.11లకు 62.30ఎకరాలకు , మధ్యాహ్నం 1గంటలకు రెంటచింతల గ్రామంలో 129.09 ఎకరాలకు, మధ్యాహ్నం గం.2లకు మిట్టగుడిపాడు గ్రామంలో 19 ఎకరాలకు, 24న ఉదయం 11గం.లకు గోలి గ్రామంలో 6.88 ఎకరాలకు, మధ్యాహ్నం గం.12లకు జెట్టిపాలెం గ్రామంలో 3ఎకరాలకు, మధ్యాహ్నం గం.2లకు మల్లవరం గ్రామంలో 18 ఎకరాలకు మధ్యాహ్నం గం.3లకు తుమ్మకోట గ్రామంలో 47.62 ఎకరాలకు మొత్తం 278.89 ఎకరాలకు ఈ బహిరంగ వేలం పాటలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

సత్రశాలలో ప్రత్యేక పూజలు

సత్రశాల(రెంటచింతల): మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన గంగా భ్రమరాంబ సమేత మల్లన్న స్వామి దేవస్థానంలో ఆషాడమాసం ప్రారంభం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మల్లికార్జున స్వామి వారిని,అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

వ్యర్థాల నిర్వహణ మన అందరి బాధ్యత

- జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- 15వ వార్డులో ఇంటింటికి డస్ట్‌బిన్ల పంపిణీ



పట్టణంలో డస్ట్‌బిన్లు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: పట్టణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుకొనేందుకు వ్యర్థాల నిర్వహణ మన అందరి బాధ్యత అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో కౌన్సిలర్ గంటా రమణమ్మ ఆధ్వర్యంలో సోమవారం డస్ట్‌బిన్ల(చెత్త బుట్టల) పంపిణీ నిర్వహించారు. కార్యక్రమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చలంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ చెత్త నిర్వహణ వలన మున్సిపాలిటీకి, వ్యక్తిగతంగా కుటుంబాలకు కూడా ఆదాయం, ఆరోగ్యం లభిస్తాయన్నారు. పారిశుద్ధ్యంతో పాటు, ప్రజా ఆరోగ్యం మెరుగుదలే లక్ష్యమన్నారు. స్వచ్ఛత సహకారానికి, పరిశుభ్రమైన సత్తెనపల్లిని నిర్మించేందు కు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం అన్నారు. ప్రతి ఇంటికి రెండు డస్ట్ బిన్‌లు చొప్పున 688 గృహాలకు వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు, సీనియర్ న్యాయవాది పక్కాల సూరిబాబు, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరావు నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారథి, నాయకులు గంటా ఏసుబాబు, కాకుమాను రవి, రాజవరపు శివనాగేశ్వరరావు, లోకా మాధవ, ఆకుల హనుమంతురావు, శిరిగిరి వెంకట్రావు, తిరుమల, చిలుకా రమణయ్య పాల్గొన్నారు.

సరి'కొత్త'గా సామాజిక సేవలు

సామాజిక స్పృహ కలిగిన ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ సేవలు అభినందనీయమని, దాతల సహకారంతో రూ.కోటికి పైగా ఏరియా వైద్యశాల అభివృద్ధిలో విశేషంగా కృషి చేశాడని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని ఏరియా వైద్యశాలలో కొత్త రామకృష్ణ(ఆర్‌కే) జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రక్తదాన శిబిరం, క్రికెట్ కిట్ల పంపిణీ నిర్వహించారు. తొలుత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆర్కేకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ సామాజిక సేవకుడిగా, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడిగా ఆర్కే సేవలందిస్తున్నట్లు చెప్పారు. 100 పడకల వైద్యశాలగా సత్తెనపల్లి ఏరియా వైద్యశాల రూపు దిద్దుకుంటుందన్నారు. అనంతరం చిన్నారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్ పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లు సమర్థంగా పనిచేయాలి

నియోజకవర్గంలోని గ్రామ సచివాలయ కన్వీనర్లు సమర్థవంతంగా పనిచేస్తూ ... రాజకీయ, అధికారిక వ్యవస్థలను సమన్వయ చేసే బాధ్యత మీదేనని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం కన్వీనర్ల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ జగనన్నకు చెబుద్దాం కార్యక్రమానికి అనుబంధంగా ఈ నెలలో సురక్ష కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోందని వివరించారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందని వారి వివరాల సమగ్రంగా తీసుకొని తక్షణమే వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవడమే సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఎన్నికలకు ఇంకా తొమ్మిది నెలల సమయం ఉందని, వ్యూహాత్మకంగా పార్టీని పటిష్ట పరచుకొని .. నాలుగేళ్లుగా ప్రజలకు ఈ ప్రభుత్వం చేసిన మంచి పనిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కన్వీనర్లు కీలకంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో సత్తెనపల్లి రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, సచివాలయాల మండల జేసీఎస్ ఇన్‌చార్జిలు కొణతం స్వాతి(సత్తెనపల్లి టౌన్), బొంతు వెంకటరామిరెడ్డి(సత్తెనపల్లి రూరల్), రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి(ముప్పాళ్ల), పులిబండ్ల అశోక్(రాజుపాలెం), మేడా ప్రవీణ్‌రెడ్డి(నకరికల్లు), వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కట్టా సాంబయ్య, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక జయపాల్ పాల్గొన్నారు.

జూలై ఒకటి నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాలు

రాజుపాలెం: జగనన్న సురక్ష కార్యక్రమాలు జూలై ఒకటో తేదీ నుంచి 22 వరకు మండలంలో నిర్వహించేందుకు ప్రతి పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండాలని తహసీల్దారు నళిని, ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు జగనన్న సురక్షపై అవగాహన సమావేశం సోమవారం నిర్వహించారు. 1వ తేదీన చౌటపాపాయపాలెం, కొత్తబోధనం, మొక్కపాడు, 2వ తేదీన కుబాద్‌పురం, రెడ్డిగూడెం, 3న అంచులవారిపాలెం, గణపవరం-1, 4న కోటనెమలిపురి, గణపవరం-2, 5న నెమలిపురి-1, బలిజేపల్లి, 6న నెమలిపురి-2, ఉప్పలపాడు, 7న రాజుపాలెం, ఇనిమెట్లల గ్రామ సచివాలయాలలో కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ముక్కంటి పాల్గొన్నారు.

ముప్పాళ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా ఈ నెల 23 నుంచి వలంటీర్లు, సచివాలయ గృహసారథులతో కలిసి ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పథకాల అమలుపై వివరాలు సేకరించాలని తహసీల్దార్ ఎం.భవానీశంకర్ చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ పీ పుట్టారెడ్డి, ఈఓపీఆర్డీ రూపవతి, డెప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలుకు సత్కారం



అనుపాలెం జెడ్పీ పాఠశాలలో బహుమతులు అందిస్తున్న సర్పంచి, ఉపాధ్యాయులు



క్రోసూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం



పెద్దమక్కెనలో విద్యార్థిని సత్కరిస్తున్న ఎంపీటీసీ విజయలక్ష్మి తదితరులు



ముప్పాళ్ల జెడ్పీ పాఠశాల విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

రాజుపాలెం: గ్రామీణప్రాంత విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేస్తున్నారని ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, సర్పంచి పులిబండ్ల అశోక్ తెలిపారు. మండలంలోని రాజుపాలెం, అనుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదో తరగతి జగనన్న ఆణిముత్యాలకు నగదు, ప్రశంసా, మెడల్స్ బహుమతులను సోమవారం అందజేశారు. రాజుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో సర్పంచి పులిబండ్ల అశోక్, అనుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలకు సర్పంచి సానికొమ్ము వెంకటసుబ్బమ్మశ్రీనివాసరెడ్డిలు అధ్యక్షత వహించి వారి ఆధ్వర్యంలో బహుమతులను అందించారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ప్రథమ స్థానం సాధించిన సీహెచ్ రేణుకకు రూ.3000, ద్వితీయ స్థానం సాధించిన ఎస్.ప్రగతికి రూ.2000, తృతీయ స్థానం సాధించిన వి.హాజితకు రూ.1,000, నగదుతో పాటు ప్రశంశా పత్రాలు, మెడల్స్‌ను అందించారు. అనుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన జగనన్న ఆణిముత్యాలకు ప్రభుత్వం అందిస్తున్న నగదుకు అదనంగా గ్రామ సర్పంచి సానికొమ్ము వెంకటసుబ్బమ్మశ్రీనివాసరెడ్డి తన సొంత నగదును రూ.3000, రూ.2000, రూ.1000 అందించారు. ప్రథమ స్థానం సాధించిన కె.పూజిత(537)కు రూ6000లు, ద్వితీయ స్థానం సాధించిన రూ.4000, తృతీయ స్థానం సీహెచ్ గోపికి రూ.2000లను నగదు, ప్రశంసా పత్రాలను, మెడల్స్‌ను అందించారు.

విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.శైలజ, టి.సత్యనారాయణ, ఎంఈఓ మల్లికార్జునశర్మ, స్కూల్ కమిటీ చైర్మన్‌లు చొక్కా రాంబాబు, గోవిందు శ్రీలక్ష్మి, అంచుల విజయకృష్ణ పాల్గొన్నారు.

కుంకులగుంటలో..

నకరికల్లు: మండలంలోని కుంకగుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయుడు హరిప్రసాద్, లాల్ అహ్మద్ రూ.8వేలు, రూ.3వేలు నగదు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ దేవీబాయి, సాయిబాబా, అంజి నాయక్, సుభాని పాల్గొన్నారు.

పెద్దమక్కెనలో..

సత్తెనపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపీటీసీ యాంపాటి విజయలక్ష్మి అన్నారు. సత్తెనపల్లి మండలం పెద్దమక్కెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు వద్దుల వేమారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ పాల్గొన్నారు.

క్రోసూరులో...

క్రోసూరు: విద్యార్థులలో ప్రతిభను ప్రోత్సహించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం అమలు చేస్తున్నట్లు ఎంఈఓ ఏసురత్నం తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారించారు. పాఠశాల హెచ్‌ఎం ఏ రాఘవేంద్రరావు అధ్యక్షత వహించారు. పాఠశాల హెచ్‌ఎం ఎంఈవో-2గా సత్తెనపల్లి బదిలీ అయినందున ఆయన సేవలు కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్, ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ సభ్యులు జెమీలాగపూర్, వైఎస్సార్‌సీపీ నాయకులు వెలది అప్పారావు, ముస్తఫా, ఖాదర్ పాల్గొన్నారు.

ముప్పాళ్లలో..

ముప్పాళ్ల: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఒంగోలు రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఎంజేఎం రామలింగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కె.నాగేంద్రమ్మ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మారూరి రామలింగారెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్, పాఠశాల పూర్వ విద్యార్థి సంగమేశ్వరరాజు, పీఎంసీ చైర్మన్ బత్తులశ్రీనివాసరావు, పూర్వ విద్యార్థి కె.మల్లారెడ్డి పాల్గొన్నారు.

నకరికల్లు: మండలంలోని చేజర్ల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాహిం, అట్లూరి వెంకటరెడ్డి, గేరా మోహన్‌రావు, లలిత, మల్లిక, వెంకటేశ్వరరావు, మస్తాన్‌వలి, వెంకట్రావు పాల్గొన్నారు.

నీటి పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలి



నీటి ప్రాధాన్యం అవగాహన ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

సత్తెనపల్లి: నీటి పరిరక్షణ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఎస్‌బీజీ డిగ్రీ, పీజీ కళాశాల డైరెక్టర్ మట్టా సుబ్రహ్మణ్యం అన్నారు. భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం గుంటూరు, పేస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ బాబా గురుదేవ్ డిగ్రీ, పీజీ కళాశాలలో క్యాచ్ ది రైన్ ప్రాజెక్ట్ ఫేస్- 3 లో భాగంగా నీటి పరిరక్షణపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ ట్రెజరర్ పారుపల్లి రమేష్ మాట్లాడుతూ ఈ నెల 24న క్యాంపస్‌లో విద్యార్థులకు డ్రాయింగ్, సందేశం కాంపిటీషన్ ఏర్పాటు చేసి విజేతలకు సర్టిఫికెట్స్ నెహ్రూ యుకేంద్ర తరపున అందిస్తామన్నారు. పేస్ సొసైటీ సెక్రెటరీ పారుపల్లి రమేష్ విద్యార్థులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి, ఎన్ఎస్ఎస్ అధ్యాపకుడు దేవరాజ్ పాల్గొన్నారు.

మోటార్ల చోరీ

అమరావతి: అమరావతి జగనన్న కాలనీ లేఅవుట్-3లో రెండు రోజులలో విద్యుత్ నీటి మోటార్లు, ఇనుప వస్తువులు చోరీకి గురయ్యాయి. జగనన్న కాలనీలో నీటి వసతి కోసం కె.భారతీలక్ష్మి, వల్లూరు చిట్టెమ్మలతో పాటు మరికొందరు సొంతంగా ఖర్చు పెట్టుకుని బోర్‌లు తవ్వించటం జరిగింది. ఈక్రమంలో శనివారం, ఆదివారాలలో రాత్రిపూట కాలనీలో ఎవరు లేకపోవటంతో బోర్‌పంపులలో ప్లాస్టిక్ పైపులను వెలికి తీసి వాటికి బిగించి ఉన్న సబ్‌మెర్సిబుల్ మోటార్లను గుర్తుతెలియని దుండగులు దొంగిలించారు. ఘటనపై బాధితులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

సత్తెనపల్లి: నియోజకవర్గంలో ఎనిమిది అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని సత్తెనపల్లి సీడీపీఓ టీ.శ్రీలత సోమవారం తెలిపారు. పట్టణంలోని 13వ వార్డు అంగన్వాడి సహాయకురాలి పోస్టును ఓసీకి కేటాయించడం జరిగింద న్నారు. సత్తెనపల్లి రూరల్ పరిధిలోని వావిలాల్ నగర్ ఎస్సీకి, నందిగామ ఓసీకి, ముప్పాళ్ల మండలం మాదల బీసీ-ఏకి, ఇరుకుపాలెం ఓసి వికలాంగులకు, రాజుపాలెం మండలం కోట నెమలిపురి ఓసికి, ఉప్పలపాడు ఎస్టికి, నకరికల్లు మండలం కండ్లకుంట ఎస్సీకి కేటాయించడం జరిగిందన్నారు. హెల్పర్ పోస్ట్ లకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28 సాయంత్రంలోగా సత్తెనపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులను స్వయంగా అందజేయాలన్నారు. అభ్యర్థి తప్పనిసరిగా ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 2023 జూలై 1 నాటికి 21 సంవత్సరాల వయసు నిండి 35 సంవత్సరాల లోపు వయసు ఉండాల న్నారు. అభ్యర్థి తప్పనిసరిగా వివాహితురాలై ఉండాలని, స్థానిక నివాసితురాలై ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులలో 21 సంవత్సరాల వయసు నిండిన వారు లేనిచో 18 సంవత్సరాల నిండిన వారిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

జగనన్న విద్యా కానుక పంపిణీ

అచ్చంపేట: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలు ఎంపీపీ భూక్యా రజనీ కృష్ణానాయక్ సోమవారం పంపిణీ చేశారు. సర్పంచి కంబాల వీరబాబు, పాఠశాల కమిటీ చైర్మన్ రత్నబాబు, ప్రిన్సిపాల్ టి.అరుణకుమార్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేందుకు వైఎస్సార్ జలకళ

మాచర్ల రూరల్: వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో సాగునీరుకు ఇబ్బంది పడుతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు వైఎస్సార్ జలకళ ద్వారా రైతులందరికీ ఉచితంగా బోరు, మోటారు, విద్యుత్‌ను అందజేస్తున్నామని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొప్పునూరు గ్రామ పంచాయతీ, హసనాబాద్ తండాలో వైఎస్సార్ జలకళ పథకం ద్వారా బోరును ప్రారంభించి ఆయన మాట్లాడారు. సన్న, చిన్నకారు రైతులు సాగునీరు లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న ఇబ్బందులను గుర్తించి సీఎం జగన్ వైఎస్సార్ జలకళ పథకాన్ని తీసుకొచ్చి 2.5 నుంచి 5 ఎకరాలలోపు రైతులకు ఉచితంగా బోరు వేసి, మోటారు బిగించి, విద్యుత్ కనెక్షన్ అందించి రైతన్నలను ఆదుకుంటున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. జలకళ ద్వారా పల్నాటి ప్రాంతంలోనే అత్యధికంగా బోర్లను వేయిస్తున్నట్లు చెప్పారు. రైతన్నల కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం జగన్‌కు మనందరం అండగా ఉండాలని కోరారు. రోడ్డు ప్రమాద కుటుంబానికి రూ. 50వేలు అందజేత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వ విప్ పీఆర్కే రూ. 50వేల నగదును అందజేశారు. వారి కుటుంబసభ్యులకు తాను అండగా ఉంటానని, వారికి ఎటువంటి సహాయ సహకారాలందించాలన్నా అండగా ఉంటానన్నారు.

సత్తెనపల్లి ఎంఈఓ-2గా రాఘవేంద్రరావు



అమరావతి ఎంఈఓ-2గా బాధ్యతలు స్వీకరిస్తున్న శివబాబు

సత్తెనపల్లి: మండల విద్యాశాఖ అధికారి-2గా క్రోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఏ రాఘవేంద్రరావును నియమించారు. ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్‌లో సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి-2 గా ఆయన సత్తెనపల్లి కోరుకున్నారు. సోమవారం పట్టణంలో బాధ్యతలు స్వీకరించిన ఆయనను మండల విద్యాశాఖ అధికారి-1 ఏ శ్రీనివాసరావు, సీఆర్పీలు, మండల విద్యాశాఖధికారి కార్యాలయ సిబ్బంది, యూనియన్ నాయకులు, కలిసి పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఎంఈఓ-2 గా ఎంఎల్ఎన్ ప్రసాద్

నకరికల్లు: మండల విద్యాశాఖాధికారి-2గా ఎంఎల్ఎన్ ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డికి జాయినింగ్ లెటర్‌ను అందజేశారు. దాచేపల్లిలో గ్రేడ్-2 హెచ్‌ఎంగా పనిచేస్తున్న ఎంఎల్ఎన్ ప్రసాద్ ఉద్యోగోన్నతి పొంది ఎంఈఓ-2గా బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఎంఐఎస్ కో ఆర్డినేటర్ బత్తిన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

క్రోసూరు ఎంఈఓ- 2గా గణేష్

క్రోసూరు: క్రోసూరు ఎంఈఓ-2 గా ఎం.గణేష్ నియమితులైనట్లు ఎంపీడీఓ ఏసురత్నం తెలిపారు. కొల్లిపర మండలంలో కొల్లిపర జెడ్పీ పాఠశాల హెచ్‌ఎంగా చేస్తూ ప్రమోషన్‌పై ఎంఈఓ -2 ఇక్కడికి వచ్చినట్లు ఆయన వివరించారు.

అమరావతి నూతన ఎంఈఓ-2గా శివబాబు



రాజుపాలెంలో.. నరసింహారావు

అమరావతి: మండల విద్యాశాఖాధికారి-2గా సిహెచ్.శివబాబు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో గుంటూరు జిల్లా మందడం జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న శివబాబు పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈసందర్భంగా శివబాబు ప్రభుత్వ పథకాల అమలులో చిత్తశుద్ధితో పనిచేస్తానని చెప్పారు.

ఎంఈఓ-2గా నరసింహారావు

రాజుపాలెం: మండల విద్యాశాఖాధికారి-2గా ఏవీఎల్ నరసింహారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. నరసింహారావు క్రోసూరు మండలం హసానాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ప్రమోషన్‌పై పొందారు. ఎంఈఓ-1 మల్లికార్జునశర్మ అభినందనలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వారాహిదేవి నవరాత్రులు

సత్తెనపల్లి: ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీత్రిశక్తి దుర్గా పీఠంలో సోమవారం వారాహిదేవి అమ్మవారి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. దుర్గా అమ్మవారిని వారాహిదేవి అమ్మవారుగా శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారు వారాహిదేవిగా దర్శనం ఇస్తారని పీఠాధిపతి వెలిదండ్ల హనుమంతరావు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

అమరావతి: మండలంలో తిరిగే ఆటో డ్రైవర్లందరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ నాగేంద్ర అన్నారు. సోమవారం మండల పరిధిలోని ధరణికోటలో మండల ఆటో డ్రైవర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. లైసెన్స్ తప్పనిసరి అని పేర్కొన్నారు. లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భోజనం ప్లేట్లు పంపిణీ

పెదకూరపాడు: మండలంలోని కనెగండ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోదుగుల చంద్రశేఖర్, భవన చందర్ భోజనం ప్లేట్లు అందించారు. కార్యక్రమంలో ప్రధాపోధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయుడు రవికుమార్ పాల్గొన్నారు.

డిపో మేనేజర్ వైఖరిపై నిరసన

సత్తెనపల్లి: ఆర్టీసీ సత్తెనపల్లి డిపో మేనేజర్ జీఎస్‌వీ విజయ్‌కుమార్ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగులు సోమవారం నిరసన తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గేట్ మీటింగ్ నిర్వహించారు. సంఘం జిల్లా బాధ్యుడు బూదాటి యల్లమంద మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులపై డిపో మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. చార్టులు నింపడం లేదన్నారు. ఈహెచ్ఎస్ కింద నరసరావుపేట వైద్యశాలకు ఉద్యోగి వెళితే రెస్ట్‌కు బదులుగా ఆప్సెంట్ వేసి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో డిపో సెక్రటరీ భాస్కర్, ట్రెజరర్ జవహర్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: పట్టణ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శీలం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ పీఆర్కేని నూతన కార్యవర్గం ఎంపిక అభినందనీయమన్నారు. ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం అమ్మి రైతుల జీవితాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వ విప్ పీఆర్కేను నూతన కార్యవర్గ సభ్యులు, అసోసియేషన్ నాయకులు పిన్నెల్లి హనిమిరెడ్డి, మేడం శివరామకృష్ణ, యరబోతుల కోటేశ్వరరావు, పోలా సత్యనారాయణ, కొత్త శ్రీను, మారం శ్రీను, విడేల శ్రీనివాసరావు, కాసుల వెంకటేశ్వర్లు, పుల్లారావు, శ్రీరామమూర్తి, చెన్నా, మహేష్, వెంకటేశ్వర్లు, విడేల కృష్ణమూర్తి, కజ్జం గురవయ్య, గాలేశ్వరరావు, తదితరులు అభినందించి పూలమాల, శాలువతో ఘనంగా సత్కరించారు.